## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** ఈనెల 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376వ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వట్టికూటి రామారావు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నేరేడుచర్లలో నిర్వహించిన సమావేశంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి జయంతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి నారాయణ గౌడ్, శేషగాని నరేష్ గౌడ్, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, చామకూరి వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ప్రిన్సిపల్ నీరజ



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, స్టూడెంట్ కౌన్సిలర్ గణేష్ ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి. నీరజ మాట్లాడుతూ నేటి సమాజ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, చిన్నారుల రక్షణ, యాంటీ డ్రగ్స్, పోక్సో చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌లపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హేమలత, శైలజ, రేవతి, అధ్యాపకులు వెంకటరమణ, సైదులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జెన్-జీ యువతకు కంగనా రనౌత్ క్షమాపణ చెప్పాలి: బీసీ హక్కుల సాధన సమితి



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** జెన్-జీ ఉద్యమంలో పాల్గొన్న యువత, విద్యార్థులపై బీజేపీ ఎంపీ, సినీనటి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యమకారులు, మహిళలపై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, రాజారాం, ముత్యాల భాస్కర్, కొమ్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎస్కే మీరా సాహెబ్, పల్సా సైదమ్మ, గునగంటి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నేలమర్రిలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**శుభోదయ డైనమిక్ మునగాల** నేలమర్రి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధంగా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక జరిగింది.
నూతన కమిటీ అధ్యక్షులుగా బచ్చలకూర రామాంజనేయులు, కార్యదర్శిగా బచ్చలకూర రాజేష్ (చంటి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బచ్చలకూర వెంకటేశ్వర్లు (పటేల్), సహాయ కార్యదర్శిగా బచ్చలకూర గోవర్ధన్, కోశాధికారిగా చిలివేరు జీడయ్యలను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరికొంతమందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తామని, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపాల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాతీయ కీటక జనిత ప్రోగ్రాం అధికారి



**శుభోదయ డైనమిక్,**మునగాల మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ కీటక జనిత ప్రోగ్రాం అధికారి డా. ప్రసిద్ధి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెంగ్యూ నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, ప్రతి శుక్రవారం “డ్రై డే” నిర్వహించడం, అన్ని శాఖల సమన్వయంతో గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే టీబీ రోగులకు సకాలంలో మందులు అందించి, ఫాలోఅప్‌తో పాటు అవసరమైన పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో డా. వినయ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు, స్టాఫ్ నర్స్ లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రామకృష్ణ, నాగమణి, ఫార్మసీ ఆఫీసర్ శాంతయ్య, స్వీపర్ వెంకటమ్మ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటలు నెరవేస్తున్న మన్నె కృష్ణ

ఆడపిల్ల పుట్టిన మహిళలకు 5000 బహుమతిగా ఇచ్చిన మన్నె కృష్ణ



**డైనమిక్ న్యూస్ పెద్ద శంకరంపేట** పెద్ద శంకరంపేట మండలం వీరోజీపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవకు అంకితమై మన్నె కృష్ణ వీరోజి పల్లి గ్రామానికి చెందిన మన్నె కృష్ణ గత 15 సంవత్సరాల నుండి మన సొంత డబ్బులతో తన వంతు సహాయంగా ఊరు మంచి చెడ్డలు చూసుకుంటూ ప్రజల హృదయాలను గెలుచుకోవడం జరిగింది ప్రజలు అతని ఈ సారి విరోజీపల్లి గ్రామ సర్పంచ్ గా మన్నె కృష్ణను ప్రజలు గెలిపించుకోవడం జరిగింది అతను ఎలక్షన్లో ఎలాంటి హామీలు ఇచ్చాడో అలాంటి హామీలు నెరవేరుస్తున్నాడని ప్రజలు చెప్పడం జరిగింది మన్నె కృష్ణ సర్పంచ్ గా గెలిచిన అనంతరం ప్రజలకు ఏ హామీలు ఇచ్చాడో అవి నెరవేర్చుకుంటూ వీరోజిపల్లి గ్రామంలో కొత్త మార్పు దిశగా రూప కల్పన చేపట్టడం జరిగింది ఆడపిల్ల పుడితే 5000 తన వంతు సహాయంగా ఇస్తానని చెప్పిన అతను అది కూడా ఈరోజు శనివారం గ్రామసభలో ఊరిలో పుట్టిన మహిళలకు ఆడపిల్ల పుట్టిన మహిళలకు 5000 చొప్పున బహుమతిగా ఇవ్వడం జరిగింది వీరోజిపల్లి గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తను ముందుకుండి నడిపిస్తానని ప్రజల ముందు చెప్పడం జరిగింది తన సొంత డబ్బులతో ఎన్నో పనులు చేయడం జరిగిందన్నారు గ్రామ ప్రజలు వీరోజు పల్లి గ్రామంలో ప్రజలు వారి యొక్క సంతోషం అభినందనలు తెలిపారు మన్నె కృష్ణకు తెల్పడం జరిగింది కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ విప్ వేముల వీరేశంనుమర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ జేఏసీ నాయకులు



**శుభోదయ డైనమిక్ న్యూస్, ఆగస్టు 01, సూర్యాపేట** : నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశాన్ని హైదరాబాదులోని తన ప్రభుత్వ వీపు (మంత్రి హోదా) చాంబర్లో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచం అందజేసి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఎస్సీ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలకు సేవ చేసుకునే మంచి అవకాశం కల్పించిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ వద్దకు వచ్చిన మాదిగ జేఏసీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత నాయకుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలియజేసారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితుల కు ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని మేము వారిని కోరినామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు చిప్పలపల్లి జయశంకర్ మాదిగ, మేడి ప్రభాకర్ మాదిగ, పడిశాల పరమేష్ మాదిగ, చింత జాన్ విల్సన్ మాదిగ, సైమన్ మాదిగ, గుడపూరి ప్రభాకర్ మాదిగ, చెరుకుపల్లి సందీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఆగస్టు 10న ‘నల్ల దినం’ పాటించాలని పిలుపు



**శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట** దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు ఆగస్టు 10ను “నల్ల దినం”గా పాటించాలని తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అదే రోజు ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శాంతియుత ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పించాలని కోరారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు వల్ల దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలకు దూరమయ్యారని పేర్కొన్నారు. సమావేశంలో బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, రెవ. డా. శాంసన్ మామిడి, రెవ. బి. జోవహర్ పాల్, బ్రదర్ మీసాల ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## కరివిరాల మోడల్ స్కూల్లో 153 అడ్మిషన్లు



**నడిగూడెం శుభోదయ డైనమిక్ వార్త** నడిగూడెం మండలం కరివిరాల మోడల్ స్కూల్లో 2026--27 విద్యా సంవత్సరానికి 153 మంది విద్యార్థులకు కొత్తగా ప్రవేశాలు కల్పించారు. అడ్మిషన్ల సంఖ్య పెరగడం పట్ల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## బొడ్రాయి సెంటర్‌లో నేడు ‘సత్య హరిశ్చంద్ర’ పౌరాణిక నాటక ప్రదర్శన

**శుభోదయ డైనమిక్ న్యూస్, మఠంపల్లి,** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మఠంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్రాయి సెంటర్‌లో నేడు (ఆగస్టు 1) జ్యోతి ప్రకాష్ యువజన నాట్య కళామండలి ఆధ్వర్యంలో ‘శ్రీ సత్య హరిశ్చంద్ర’ పౌరాణిక పద్య నాటకాన్ని సీనియర్ రంగస్థల కళాకారులు ప్రదర్శించనున్నట్లు కళామండలి అధ్యక్షుడు, నియోజకవర్గ కళాకారుల సంఘం అధ్యక్షుడు భువనగిరి ప్రకాష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు నాటక రంగ వైభవాన్ని ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నాటకాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త భద్రయ్య చారి, జిల్లా ఉపాధ్యక్షుడు భద్రం రాజు వెంకట రామారావు, సీనియర్ కళాకారులు షేక్ సైదులు, గుండు వెంకటేశ్వర్లు, షేక్ ముస్తఫా, బత్తిని ధర్మయ్య గౌడ్, కోలపూడి వెంకటయ్య, గోవిందరాజు వీరస్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, షేక్ ఖాసిం, హార్మోనిస్టు వినాయక రాజు, అశ్విని, కొండలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డి ఏ పి ఎరువులను అధిక ధరలకు విక్రయించిన డీలర్ల ఫర్టిలైజర్స్ లైసెన్స్ రద్దు ఏవో అరుణ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే ఆగస్టు 01**మోతే మండలం లో ఏవో అరుణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర( ఎం ఆర్ పి ) కంటే అధిక ధరకు డీఏపీ ఎరువును విక్రయించినట్లు తనిఖీలలో గుర్తించబడిన డీలర్లుఎ/o చేను చలక ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అన్నారుగూడెం. గ్రామం మరియుఎ/o శ్రీ వెంకట సాయి ఏజెన్సీ మోతే గ్రామం ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో నిబంధనలను ఉల్లంఘించి నట్లు నిర్ధారణ కావటంతో సంబంధిత డీలర్ల ఫర్టిలైజర్స్ లైసెన్సులను ఎరువుల ( నియంత్రణ ) ఉత్తర్వులు ( ఫిబ్రవరి 1985) ప్రకారం తక్షణమే సస్పెండ్ చేయడం జరిగింది రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతున్నాయి ఎవరైనా డీలర్లు అధిక ధరలకు ఎరువులను విక్రయించిన ఇతర నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది

## ఆత్మీయ బదిలీ వీడ్కోలు సమావేశం



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్** : స్థానిక కనకదుర్గ అమ్మవారి సన్నిధి నందు హుజూర్నగర్ లో విద్యుత్ శాఖ డిఈ గా బాధ్యతలు నిర్వహించి బదిలీపై సూర్యాపేట వెళ్లిన నిమ్మ వెంకట కృష్ణయ్యకి హుజూర్నగర్ స్విమ్మర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దలు బాచిమంచి కొండయ్య అధ్యక్షతన ఆత్మీయ బదిలీ సన్మాన సభ జరిగినది. క్రీడాకారులు క్రీడాభిమాని అయిన వెంకట కృష్ణయ్య ఇటీవల హుజూర్ నగర్ జిల్లాస్థాయి ఈత పోటీలు నిర్వహించడం అభినందనీయమని డిపార్ట్మెంట్ కు వారు అందించిన సేవలను పలువురు కొనియాడుచూ ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్విమ్మర్స్ మిట్టపల్లి సత్యనారాయణ, గెల్లి రంగారావు, కోతి లింగారెడ్డి, చప్పిడి భిక్షం, ఆకుల రాము, కొండా శ్రీనివాస్, గుండు వీరస్వామి, ఎర్రమళ్ళ సైదులు, మోహన్ రెడ్డి, వేముల రవి, పందిరి గోపిరెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్, ఆనందరావు, రణబోతు లింగారెడ్డి, బుడిగ వెంకన్న, ఎఈ రాంప్రసాద్, ధర్మారావు అశోక్, కుంట సైదులుగురవయ్య జగదీష్ నాగరాజు అచ్యుత ప్రసాద్, సింగమలై నాగిరెడ్డి, పలువురు డి ఈ వెంకటకృష్ణయ్య ని ఘనంగా సత్కరించినారు.

## అకాల మరణం చెందిన ఐల కాశికి ఘన నివాళులు అర్పించిన మాజీ గౌడ సొసైటీ అధ్యక్షుడు, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్** : హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఐల కాశి అకాల మరణం చెందడం పట్ల మాజీ గౌడ్ సొసైటీ అధ్యక్షుడు, 19వ వార్డు కౌన్సిలర్ లివల్లపుదాసు కృష్ణ గౌడ్‌లి మరియు భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు మైనార్టీ నాయకులులి షేక్ సైదాలి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మృతదేహం వద్దకు వెళ్లి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుతూ, తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అకాలంగా కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్నేహితులు పాల్గొని ఐల కాశి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఐల వెంకన్న గౌడ్, పులి సైదులు గౌడ్, ఐల నాగరాజుగౌడ్, ఐల వినోద్ గౌడ్ తదితర గీత కార్మికులు పాల్గొన్నారు ..

